www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శుక్రవారం
08-05-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 126
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తి

### సిరి కథనానికి స్పందించిన అధికారులు

గుమ్మడిదల, మే 7 (సిరి న్యూస్): పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన పైప్‌లైన్ మరమ్మత్తు పనులు గురువారం పూర్తయ్యాయి. గురువారం "నత్తనడకన పైప్‌లైన్ పనులు" అనే శీర్షికతో సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి పనులను వేగవంతం చేయడంతో ప్రజలు, వాహనదారులు ఊరట పొందారు.

3






## 'దామోదర' దూకుడు!

### ప్రజల ముంగిటకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- నియోజకవర్గంపై ఫోకస్
- ఎక్కడికక్కడ వ్యూహాత్మక పర్యటనలు
- జిల్లాలోనే మకాం.. మారుతున్న రాజకీయ శైలి
- సమస్యల పరిష్కారంలో స్పీడ్ పెంచిన వైనం
- అభివృద్ధి పనుల్లో అందోలు అగ్రగామి
- అధికారుల్లోనూ కొత్త ఉత్సాహం

మంత్రి పర్యటన నియోజకవర్గంలో ఎప్పుడుంటుంది? అని గతంలో ప్రశ్నించే కార్యకర్తలు, నాయకులు ఇప్పుడు 'మంత్రి గారు రేపు కూడా వస్తున్నారా?' అని అడిగే పరిస్థితి నెలకొంది. గత కొన్ని రోజులుగా అందోలు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ నియోజకవర్గం, జిల్లాకే పరిమితమవ్వడం రాజకీయ, అధికార వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఒక్కసారిగా మంత్రిలో వచ్చిన ఈ మార్పుపై సొంత పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీల్లో కూడా ఆసక్తికరమైన చర్చ సాగుతోంది.

- జోగిపేట, (సిరి న్యూస్)

4





## పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

- మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధియే ధ్యేయం
- జర్నలిస్టుల కాలనీలో అన్ని వసతులు కల్పిస్తాం
- రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.
- మెదక్ లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

5







## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

### వడ్డేపల్లి చౌరస్తా భూములపై వ్యాపార దందా

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం (ఎల్లమ్మ గూడెం) వడ్డేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 509లో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో పేద ప్రజల జీవనోపాధి కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని కొందరు వ్యక్తులు ఇప్పుడు వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న పటాన్చెరు–మల్కా పూర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటంతో ఈ భూములకు భారీ డిమాండ్ ఏర్పడిందని, దీనిని ఆసరాగా చేసుకొని కొందరు అక్రమంగా షెడ్లు, గోడలు, వాణిజ్య నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

హత్నూర, (సిరి న్యూస్)

2

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ప్రెసిడెంట్ పత్రాలు ఎక్కడ?

### నిరాసన తెలిపిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

హత్నూర, మే 07,(సిరి న్యూస్) హత్నూర మండలంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు.



5








# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

## వడ్డేపల్లి చౌరస్తా భూములపై వ్యాపార దందా

**హత్నూర, మే 07,(సిరి న్యూస్)**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం (ఎల్లమ్మ గూడెం) వడ్డేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 509లో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో పేద ప్రజల జీవనోపాధి కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని కొందరు వ్యక్తులు ఇప్పుడు వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న పటాన్చెరు-మల్కాపూర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటంతో ఈ భూములకు భారీ డిమాండ్ ఏర్పడిందని, దీనిని ఆసరాగా చేసుకొని కొందరు అక్రమంగా షెడ్లు, గోడలు, వాణిజ్య నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ భూమిని స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవడం జరుగుతుంది . ఈ అక్రమ నిర్మాణాల పై స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖలు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నాయని విమర్శిస్తున్నారు. భూముల ఆక్రమణ కొనసాగుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూములను రక్షించి, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వివరాలు అడుగగా నిర్మాణానికి అలాంటి అనుమతులు తీసుకోలేదని అన్నారు.

# రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**తూప్రాన్ మే 7 సిరి న్యూస్**
తూప్రాన్ మండల ప్రజలకు గురువారం తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి వర్షాలు కురుస్తున్నందున రైతు సోదరులు వరి ధాన్యం మామిడి పంటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వడ్ల కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వర్షం పడే అవకాశం ఉన్నందున వడ్లను తడవకుండా తార్పాల్ షీట్లు లేదా కవర్లు ఉపయోగించాలని వడ్లను నేలపై నేరుగా ఉంచకుండా ఎత్తైన ప్రదేశాల్లో నిల్వ చేయాలని తెలిపారు. వర్షం కారణంగా వడ్ల నాణ్యత దెబ్బతినకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందితో సమన్వయం చేసుకుని వడ్లను సంరక్షించుకోవాలని తాసిల్దార్, చంద్రశేఖర్ రెడ్డి  రైతులకు జాగ్రత్త సూచనలు చేశారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను అడిగి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని రైతులకు తెలిపారు.

# నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ అమలుపై రౌండ్ టేబుల్ సమావేశం

## జికేఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు వుడెమ్ దేవరాజ్ యాదవ్



**రామాయంపేట, మే 7 (సిరి న్యూస్)**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (NLM) పథకం అమలు మరియు గొర్రెల కాపరుల సంక్షేమమే ధ్యేయంగా హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం (GKSS) మెదక్ జిల్లా అధ్యక్షులు వుడెమ్ దేవరాజ్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గొర్రెల కాపరుల అభివృద్ధికి తోడ్పడే ఈ పథకంపై సమగ్రంగా చర్చించి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈనెల 8న శుక్రవారం నాడు ఉదయం 10:00 గంటలకు హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్ తో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరై ప్రసంగించనున్నారు. ప్రధానంగా NLM పథకం అమలు తీరు, గొర్రెల కాపరుల సంక్షేమం మరియు అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలతో పాటు వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కార మార్గాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించనున్నారు. గొర్రెల8 కాపరుల సంక్షేమమే లక్ష్యంగా జరుగుతున్న ఈ మేధోమధన కార్యక్రమానికి ప్రతినిధులు, సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వుడెమ్ దేవరాజ్ యాదవ్ కోరారు.

# పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తి

## సిరి కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు



**గుమ్మడిదల, మే 7 (సిరి న్యూస్):** పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన పైప్‌లైన్ మరమ్మత్తు పనులు గురువారం పూర్తయ్యాయి. గురువారం "నత్తనడకన పైప్‌లైన్ పనులు" అనే శీర్షికతో సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి పనులను వేగవంతం చేయడంతో ప్రజలు, వాహనదారులు ఊరట పొందారు. గ్రామంలో మంచినీటి సరఫరాను మెరుగుపరచే లక్ష్యంతో అంతర్గత రోడ్లను తవ్వి కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు పనులు చేపట్టారు. అయితే పనులు నత్తనడకన సాగడంతో పలుచోట్ల రహదారులు తవ్విన స్థితిలో ఉండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వాహనదారులు, స్థానిక కాలనీవాసులు రోజువారీ రాకపోకల్లో అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యపై సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనాన్నికి చైర్మన్ మరియు కమిషనర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో నిలిచిపోయిన పైప్‌లైన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి తవ్విన రోడ్లను పూడ్చివేసి రాకపోకలకు అనుకూలంగా మార్చారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల వెనుక భాగంలోని 13వ వార్డు, 12వ వార్డులో కొనసాగుతున్న పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తికావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల సమయంలో కొంత అసౌకర్యం తలెత్తినా ప్రజలు సహకరించాలని కోరారు. ఇకపై పనులు ఆలస్యం కాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పైప్‌లైన్ పనులు పూర్తికావడంతో కాలనీవాసులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన సిరి దినపత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

సిరి ఎఫెక్ట్






సిరి People's Voice వార్తపత్రిక

నత్త నడకన పైపులైన్ పనులు

- గుమ్మడిదలలో సిమెంటు రోడ్ల దుస్థితి
- గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు

**గుమ్మడిదల, మే 6 (సిరి న్యూస్ ):** మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన పైపులైన్ మరమ్మత్తు పనులు గ్రామస్తులకు కొత్త కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. గుమ్మడిదల పురపాలక కేంద్రంలో ఇటీవల త్రవ్విన బోర్ల నుండి నీటి సరఫరా కోసం చేపట్టిన పైపులైన్ పనుల కారణంగా ప్రధాన రహదారులు, వార్డులలోని సిమెంట్ రోడ్లను పగలకొట్టి పైపులు వేస్తుండగా పనులు వేగంగా పూర్తిచేయకుండా రోజుల తరబడి కొనసాగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రామంలోకి వచ్చే ప్రధాన మార్గాలు తవ్వకాలతో దెబ్బతినడంతో వాహనాల రాకపోకలు దాదాపు నిలిచిపోయాయి. వార్డులలోకి వెళ్లే చిన్నదారులు కూడా గుంతలతో నిండిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజులుగా





# అయోధ్య-కాశీల్లో కూచిపూడి కళా వైభవం

- **రామాయణం, శివతత్వంతో ఆకట్టుకున్న చిన్నారులు**
- **సనాతన సంస్కృతిని ప్రతిబింబించిన నృత్య ప్రదర్శనలు**
- **దేవిశ్రీ చైతన్యలహరి అకాడమి విద్యార్థులకు ప్రశంసలు**

**రామచంద్రాపురం, మే 7 (సిరి న్యూస్):** అయోధ్య, కాశీ పుణ్యక్షేత్రాల్లో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనల్లో రామచంద్రాపురంలోని దేవిశ్రీ చైతన్యలహరి కూచిపూడి డ్యాన్స్ అకాడమి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. భారతీయ సనాతన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శ్రీ సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమి తిరుపతి, ఆర్టిస్ట్ ఫ్యాక్టరీ వైజాగ్ ఆధ్వర్యంలో ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నాట్య గురువు మంజాల పద్మజ ఆధ్వర్యంలో దాదాపు పది మంది చిన్నారులు పాల్గొన్నారు. కాశీలోని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన "మ్యూజిక్ డ్యాన్స్ ఉత్సవ్-2026"లో చిన్నారులు శివతత్వాన్ని ఇతివృత్తంగా తీసుకుని ప్రదర్శించిన నృత్యం సభికులను మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం అయోధ్యలో శ్రీరామ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రామాయణం, అన్నమాచార్య కీర్తనలను నృత్య రూపంలో ఆవిష్కరించి ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు చిన్నారులకు ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా నాట్య గురువు మంజాల పద్మజ మాట్లాడుతూ పుణ్యక్షేత్రాల్లో భారతీయ శాస్త్రీయ నృత్యాలను ప్రోత్సహించడం ద్వారా యువతకు మన సంస్కృతిపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చడం ఆనందంగా ఉందన్నారు.





# సంతలో మహిళ మెడలోని బంగారం అపహరణ

**హత్నూర, మే 07,సిరి న్యూస్** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపురం గ్రామంలో బుధవారం రాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలో సంత జరుగుతున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు మహిళ మెడలో ఉన్న బంగారాన్ని అపహరించి పరారయ్యారు. గ్రామానికి చెందిన దగ్గు పోచమ్మ భర్త వీరయ్య స్థానిక గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో గ్రామంలో సంత సందడి కొనసాగుతోంది. ఈ సమయంలో ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలానికి కరెంటు లేకపోవడంతో చీకటి నెలకొంది. అదే అవకాశంగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు దగ్గు పోచమ్మను అక్కడికి తీసుకెళ్లి ఆమె మెడలో ఉన్న సుమారు ఒక్క తులం బంగారు ఆభరణాన్ని అపహరించినట్లు తెలిపారు. ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. సంత సమయంలో భద్రతా ఏర్పాట్లు తగిన విధంగా లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.







• నియోజకవర్గంపై ఫోకస్
• ఎక్కడికక్కడ వ్యూహాత్మక పర్యటనలు
• జిల్లాలోనే మకాం.. మారుతున్న రాజకీయ శైలి
• సమస్యల పరిష్కారంలో స్పీడ్ పెంచిన వైనం
• అభివృద్ధి పనుల్లో అందోలు అగ్రగామి
• అధికారుల్లోనూ కొత్త ఉత్సాహం

# 'దామోదర' దూకుడు!

## ప్రజల ముంగిటకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

**జోగిపేట, మే 07, (సిరి న్యూస్): మంత్రి పర్యటన నియోజకవర్గంలో ఎప్పుడుంటుంది? అని గతంలో ప్రశ్నించే కార్యకర్తలు, నాయకులు ఇప్పుడు 'మంత్రి గారు రేపు కూడా వస్తున్నారా?' అని అడిగే పరిస్థితి నెలకొంది. గత కొన్ని రోజులుగా అందోలు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ నియోజకవర్గం, జిల్లాకే పరిమితమవ్వడం రాజకీయ, అధికార వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఒక్కసారిగా మంత్రిలో వచ్చిన ఈ మార్పుపై సొంత పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీల్లో కూడా ఆసక్తికరమైన చర్చ సాగుతోంది.**



### అందుబాటులో ఉంటూ.. అండగా నిలుస్తూ..

మంత్రి దామోదర రాజనర్సింహ సాధారణంగా వారానికి ఒక్కసారైనా సంగారెడ్డిలోని తన స్వగృహానికి వచ్చి నియోజకవర్గ కార్యకర్తలను, నాయకులను కలిసి వారికి అవసరమైన సహకారాన్ని అందించే వారు. ముఖ్యంగా పేద ప్రజల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ, ఆయనను కలిసిన వారికి లక్షలాది రూపాయల ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఆయన సంగారెడ్డికి వచ్చినప్పుడల్లా సుమారు రూ. 3 లక్షల వరకు పేదలకు నగదు రూపేణా అందజేస్తారని ఆయన అనుచరవర్గాలు వెల్లడిస్తున్నాయి.

### ఫోన్ కాల్‌కే స్పందన

గత రెండున్నరేళ్లుగా జిల్లా కేంద్రంలో ఉంటూ అధికారులతో సమీక్షలు జరిపినప్పటికీ, వరుసగా పది రోజుల పాటు నియోజకవర్గంలోనే పర్యటించడం ఇదే మొదటిసారి అని స్థానిక నాయకులు చెబుతున్నారు. ఒకప్పుడు మంత్రిని కలవాలంటేనే భయపడే పరిస్థితి ఉండగా, ఇప్పుడు ఆయన స్వయంగా ఫోన్‌లు ఎత్తడం, ప్రజల సమస్యలు తెలుసుకోవడం, సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కారం చూపించే ప్రయత్నం చేయడం ఒక్కసారిగా మారిన ఆయన రాజకీయ శైలికి నిదర్శనంగా కనిపిస్తోంది.

### కార్యకర్తల కుటుంబాల్లో ఒకరిగా..

నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో దాదాపు ప్రతిరోజూ ఏదో ఒక ప్రభుత్వ కార్యక్రమం లేదా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొంటున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, సంగారెడ్డి, నారాయణఖేడ్, జహీరాబాద్ ప్రాంతాల్లో జరిగే సామాన్య కార్యకర్తల కుటుంబ సభ్యుల పెళ్లిళ్లకు సైతం ఆయన హాజరవుతున్నారు. ఒకప్పుడు అత్యంత ముఖ్యమైన వేడుకలకు మాత్రమే వెళ్లే మంత్రి, ఇప్పుడు సామాన్యుల పిలుపునందుకుని దూర ప్రాంతాలకు కూడా వెళ్లి ఆశీర్వదించడంతో కార్యకర్తల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

### అప్రమత్తమైన అధికార యంత్రాంగం

మంత్రి వరుస పర్యటనలతో పోలీస్, రెవెన్యూ, వైద్య, డీపీఆర్ఓ కార్యాలయాలపై ఒత్తిడి పెరిగింది. తెల్లవారితే మంత్రి ఏ మండలంలో ఉంటారో తెలుసుకునేందుకు అధికారులు, పోలీసులు స్థానిక నాయకులను ఆరా తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంత్రిలోని ఈ మార్పుపై రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఆయన ప్రజలకు చేరువయ్యే వ్యూహంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని పలువురు భావిస్తున్నారు.





### అభివృద్ధి పథంలో అందోలు

రాజకీయ దూకుడుతో పాటు నియోజకవర్గ అభివృద్ధిలోనూ అందోలు అగ్రగామిగా నిలుస్తోంది. గత రెండున్నరేళ్ల కాలంలో సుమారు రూ. 2వేల కోట్ల అభివృద్ధి పనులు ఇక్కడ కొనసాగుతున్నాయి. అందోలులో 150 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, రూ. 80 కోట్లతో అజ్జమటి వంతెన, రోడ్డు నిర్మాణం, రూ. 200 కోట్లతో సింగూరు కాలువల లైనింగ్ పనులు వంటివి నియోజకవర్గ ముఖచిత్రాన్ని మారుస్తున్నాయి. అన్నాసాగర్ వరకు ఫోర్‌లైన్ రోడ్డు, సుందరీకరణ పనులతో అందోలు అభివృద్ధిలో దూసుకుపోతోంది.








# పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ ప్రతినిధి,మే07(సిరి న్యూస్)** మెదక్ పట్టణాన్ని సుందర నందనవనంగా తీర్చిదిద్దుతామని ,మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ద్యేయంగా ధ్యేయంగా ముందుకు పోతున్నామని జర్నలిస్టుల కాలనీకి అన్ని వసతులు కల్పిస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు అన్నారు.గురువారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సుమారు రూ 37.01 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.మెదక్ పట్టణాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన పనులు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయన్నారు. మెదక్ ప్రాంత ప్రజల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నిధులు మంజూరు చేస్తూ పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు గ్రామాలు మున్సిపాలిటీలో అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మెదక్ పట్టణంలోని ఆయా వార్డుల్లో రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. టీయూఎఫ్ఐడిసి , ఎస్బీఎం పథకాల కింద, మెదక్ పట్టణంలో రూ 37.01 కోట్ల వ్యయంతో మెదక్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు స్లాబ్ ల నిర్మాణంకు పనులను శంఖుస్థాపన చేశామన్నారు.వార్డు నెంబర్ 1 లోని ఔరంగాబాద్ ప్రాంతం బిసి కమ్యూనిటీ హాల్ సమీపంలో సిసి,డ్రెయిన్‌లు, స్లాబ్‌లు మరియు రోడ్ల నిర్మాణంకు రూ 36 లక్షలు, వార్డు నెంబర్c2అవుసులపల్లిమాధురి దేవయ్య ఇంటి సమీపంలో సీసీ రోడ్ల నిర్మాణం రూ 32 లక్షలు, వార్డు నెంబర్ 3లో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం రూ 30 లక్షలు, వార్డ్ నెంబర్ 5 లోని మిలిటరీ కాలనీ, జంబికుంట, ఇందిరాపురి కాలనీలు, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో అభివృద్ధి పనులు రూ 76 లక్షలు, వార్డు నెంబర్ 19లోని చర్చి ప్రాంతంలో 100 మంది సభ్యుల కోసం వసతి గృహ నిర్మాణంకు రూ.14.77 లక్షలు, వార్డు నెంబర్ 6లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుపై సీసీ రోడ్ల నిర్మాణంకు రూ.39.50 లక్షలు, వార్డు నెంబర్ 7లోని ఖువత్ ఇస్లాం మసీదు రోడ్డుకు సమీపంలో, వాటర్ ప్లాంట్ దగ్గర సీసీ రోడ్ల నిర్మాణం రూ.35 లక్షలు, వార్డు నెంబర్ 28 కమ్యూనికాంత ఫోర్ట్ రోడ్డులో సిసి డ్రైనేజీలు మరియు రోడ్ల నిర్మాణం రూ 30 లక్షలు, వార్డు నెంబర్ 14 లోని నవాపేట ప్రాంతంలో అభివృద్ధి పనులు రూ 30 లక్షలు, వార్డు నెం. 12లోని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ప్రెస్ కాలనీ ప్రధాన రహదారి ప్రవేశద్వారం వద్ద సిసి,డ్రెయిన్లు, స్లాబులు మరియు రోడ్ల నిర్మాణం రూ 1.60కోట్లు వార్డు నెంబర్ 13 లో రూ 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన మొత్తం రూ.37.01 కోట్ల రూపాయల విలువైన మొత్తం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ప్రెసిడెంట్ పత్రాలు ఎక్కడ?

- **నిరాసన తెలిపిన ఎమ్మెల్యే సునీత రెడ్డి**

**హత్నూర, మే 07,(సిరి న్యూస్)** హత్నూర మండలంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు.తరువాత ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన పత్రాలు వాయిదా పడిందని ఎంపీడీవో శంకర్ వివరించగా. ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలు కాంగ్రెస్ పార్టీ నాయకుల వత్తిళ్ల మేరకు పత్రాలు నిలుపుదల చేశారని ఎంపీడీవో కార్యాలయం ముందు తన బి ఆర్ ఎస్ నాయకులకు కలిసి ధర్నాకు దిగారు. రైతు వేదిక వద్ద బైఠాయించి ఎమ్మెల్యే కోటా లో మంజూరైన 38 ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అక్కడ అని , కావాలనే లబ్ధిదారులకు ప్రొసీడింగులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆమె ఆగ్రహానికి గురయ్యారు. అనంతరం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ , హౌసింగ్ పిడితో ఫోన్లో మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇచ్చేవరకు ఇక్కడి నుండీ కదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఉద్రిక్తత నెలకొంటున్న సమాచారం అందుకున్న పోలీస్ డి.ఎస్.పి, సీ ఐ, ఎస్ ఐ తన బలగాలతో చేరుకున్నారు.

